ఎమ్మెల్యే గోపిరెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు



నరసరావుపేట: సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. నరసరావుపేట నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల లోగిళ్ల ధన,ధాన్యాలతో తుల తూగాలని కోరారు.

అ'పూర్వ' సమ్మేళనం



గణపవరం హైస్కూలులో 1990-91 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు



యడ్లపాడు లూథరన్ హైస్కూలులో 1988-89 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

నాదెండ్ల /యడ్లపాడు: గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శని వారం 1990-91 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల సమ్మేళనం సందడిగా సాగింది. సుమారు వంద మం దికి పైగా బ్యాచ్ విద్యార్థులు ఉండగా, 60 మంది దాకా కుటుంబ సభ్యులతో కలసి హాజరయ్యారు. యడ్లపాడులోని లూథరన్ ఉన్నత పాఠశాలలో 1988-89 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల సమ్మేళనం జరిగింది. పూర్వ విద్యార్థులు 71 మందికి గానూ 40కి పైగా హాజరయ్యారు.

కన్నుల పండువగా మకర జ్యోతి దర్శనం

వినుకొండ టౌన్/నరసరా వుపేట ఈస్ట్ : సంక్రాంతి వేడుకల్లో భాగంగా శనివారం పట్టణంలోని మార్కాపురం రోడ్డులోని శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానంలో మకర జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ నాయకులు మక్కెన మల్లికార్జునరావు, ఆలయ అధ్యక్షుడు గుడివాడ గురున్నాథం పాల్గొని జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నరసరావుపేటలో...

సత్తెనపల్లి రోడ్డులోని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం సాయంత్రం మకర విలక్కు (జ్యోతి) దర్శనం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి రాత్రి స్వామివారి జ్యోతి దర్శనం భక్తులకు కలిగించారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు కొత్తూరి వెంకట శివవేణుగోపాల్, కార్యదర్శి చేబ్రోలు ఫణికుమార్, కోశాధికారి మైలవరపు ధనుంజయరావు పర్యవేక్షించారు.

నేడు తూబాడులో చర్చి మహోత్సవం: పునీత వన చిన్నప్ప చర్చి మహోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు పాస్టర్ మిల్కిన్ రాజు తెలిపారు. ఉదయం పూజాబలి, మధ్యాహ్నం కొవ్వొత్తుల సమర్పణ, సాయంత్రం తేరు ఊరేగింపు ఉంటుందన్నారు.





విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

వినుకొండ(నూజెండ్ల): స్థానిక హనుమాన్‌నగర్‌లోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పరిధిలోని 100మంది విద్యార్థులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బీసీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్లమెంటు అధ్యక్షుడు అన్నెబోయిన నరేంద్ర, మహిళా నాయకురాలు పల్లపు లక్ష్మి పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఫ్రంట్ నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

వినుకొండ(నూజెండ్ల): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నూజెండ్ల మండలంలోని మారెళ్లవారిపాలెంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఐనవోలు ఎస్‌ఐ అనిల్‌కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృడత్వానికి తోడ్పడతాయని తెలిపారు. కార్యక్రమంలో నూజెండ్ల ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, చౌదరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరల పంపిణీ

యడ్లపాడు: స్థానిక సాధన సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎర్రచెరువులో శనివారం చీరల పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా చిలకలూరిపేట ఎల్‌ఐసీ బ్రాంచ్ మేనేజర్ శేషగిరిరావు, అసిస్టెంట్ మేనేజర్ నాగేంద్రబాబు పాల్గొన్నారు. వృద్ధులకు సేవ చేయడం దైవారాధనతో సమానమని తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌ఐసీ డీవో కె.బి.ఎల్. నారాయణ, జె. శేషయ్య, ఎస్. నారాయణ రావు, ఫార్మసిస్ట్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు

నాదెండ్ల: ఫ్లెక్సీ ధ్వంసం సంఘటన మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెంలో ఘర్షణ వాతావరణానికి దారి తీసింది. శుక్రవారం అర్ధరాత్రి టీడీపీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని మందుబాబులు ధ్వంసం చేశారు. దీనిపై ఆ పార్టీకి చెందిన ముత్తవరపు పెద పిచ్చిబాబు శనివారం పోలీసులకు గ్రామ వైఎస్సార్ సీపీ నేతలపై ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీని చించటమే కాకుండా తమ ఇళ్లపై రాళ్లతో దాడి చేసి పూలకుండీలు పగలగొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలతో ఇంటింటా ఆనందం

వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: పేద ప్రజలకు తోడుగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని, ఆయన అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఇంటింటా ఆనందం నెలకొందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పట్టణంలోని 35వ వార్డులో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రజిని ఇంటింటికీ వెళ్లారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరు వివరించారు. ఏ ఇంటికి ఏ పథకం లభించిందో తెలుసుకున్నారు. స్థానికుల సమస్యలు సైతం వింటూ వాటికి పరిష్కారాల్ని సంబంధిత అధికారులకు తెలుపుతూ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ధైర్యం, మన ఆశా, మన ధీమా అన్నీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని వివరించారు. పేదలు ఈ రోజున రాష్ట్రంలో ఎంతో సంతోషంగా ఉన్నారంటే, దానికి కారణం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలేనని చెప్పారు. ప్రజలంతా ప్రభుత్వానికి అండగా ఉన్నారని చెప్పేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి లభిస్తున్న స్పందనే నిదర్శనమన్నారు. ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం, విశ్వాసంతో ఉన్నారని రజిని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వార్డు కౌన్సిలర్ కేతావతు రమణీబాయి, 14వ ఆర్థిక సంఘం సభ్యుడు వడితే కోట్యానాయక్, పీక్లానాయక్, నాగులు నాయక్, రంగా నాయక్, విష్ణు నాయక్ పాల్గొన్నారు.


ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని

జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

శావల్యాపురం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లో శనివారం జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్ని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాల్లో యువతను ప్రోత్సహిస్తూ పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. పోటీల్లో 20 జట్లు పాల్గొన్నాయని కమిటీ సభ్యుడు తోట ప్రసన్నాంజనేయులు తెలిపారు. ఈ నెల 16న పోటీలు ముగుస్తాయని, అదే రోజు సాయంత్రం బహుమతులు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భీమని అంకారావు, మండల కో-ఆర్డినేటరు బోడెపూడి శ్రీను, పార్టీ గ్రామ అధ్యక్షుడు వీరనారాయణ, ఎస్‌ఐ గల్లా రవికృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు దేవనబోయిన పోతురాజు, రాష్ట్ర కాపు యువసేన అధ్యక్షుడు కర్ణా శ్రీనివాసరావు, బీసీ సంఘం నేత పోట్లూరు ఏడుకొండలు, మండల కో-ఆప్షన్ సభ్యులు దూదెకుల హుస్సేన్, కొణతం ఎరుకలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లా